01ATP23_01ATP23.qxd 23-07-2024 PM 10:10 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 24 జూలై 2024 పేజీలు : 04

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

చంద్రబాబు కృషి వలన ఏపికి మంచి రోజులు వస్తున్నాయి..

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి వలనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని, ఇందుకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులే ఇందుకు నిదర్శనమని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత అన్నారు. ఏపికి కేంద్ర ప్రత్యేక సాయం ప్రకటించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అమరావతి నిర్మాణానికి 15వేలకోట్లు ఇస్తామని చెప్పడం హర్షించ దగ్గ పరిణామం అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి ఖర్చు కేంద్రం భరిస్తుందని చెప్పారని, ఇది పూర్తి అయితే రాయలసీమకు కూడా నీటి కష్టాలు తీరే అవకాశం ఉందన్నారు. ఇండస్ట్రీయల్‌కారిడార్ ద్వారా వేల కోట్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయన్నారు. కేంద్రం ఈ విధంగా సాయం ప్రకటించడం వెనుక చంద్రబాబు ప్రయత్నం ఉందని, ఒక మంచి నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి ఇలా మంచి జరుగుతుందని సునీత అన్నారు.

రాష్ట్రానికిచ్చిన బడ్జెట్ అప్పుగా ఇచ్చారా లేదా అభివృద్ధి కోసం ఇచ్చారా..

- ఏఐసిసి సభ్యులు రఘువీరారెడ్డి

మడకశిర టౌన్, జులై 23 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రానికి ఎన్డీయే ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ హాస్యాస్పదంగా ఉందని ఏఐసిసి సభ్యులు రఘువీరారెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన స్వగ్రామం నీలకంఠాపురంలో ఆయన నివాసంలో కేంద్రం విడుదల చేసిన బడ్జెట్‌పై ఆసక్తికరమైన వ్యాఖ్యలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రస్తుతం విడుదల చేసిన బడ్జెట్‌లో అంతుచిక్కని ప్రశ్నలు ప్రజల మదిలో ఉత్పన్నమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా బడ్జెట్ పేరుతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. దీంతోపాటు ప్రత్యేక హోదా ఊసే లేదని అందులోనూ రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు గురించి పైపై మాటలు మాత్రమే చట్టసభల్లో మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం 15వేల కోట్లు ఆంధ్రకు ఇస్తున్నట్లు ప్రకటించారే కానీ ఆ బడ్జెట్ అప్పుగా ఇస్తున్నారా లేదా అభివృద్ధి కోసం ఇస్తున్నారా అన్న క్లారిటీ ఇసుమంతైనా లేదన్నారు. ఇప్పటికైనా ఆంధ్రకు జరుగుతున్న అన్యాయంపై ప్రాంతీయ పార్టీలు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు.

రఘువీరారెడ్డి

ప్రత్యేక హోదా అనేది ఒక పద్ధతి ప్రకారం బీహార్ రాష్ట్రాన్ని సాకుగా చూపి మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా అడగడానికి అవకాశం లేకుండా కపట నాటకాలు వేస్తున్నట్లు వీరి విధి విదానాలతో తేట తెల్లమైందని ఈ విషయాన్ని ప్రాంతీయ పార్టీలు అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ప్రాంతీయ పార్టీలు నిర్ధారించుకోవాలని వారిలో ఆంధ్ర రాష్ట్రం కోసం హక్కుల సాధనకై పోరాడుతారా లేదా సాధిస్తారని ఆయన సవాల్ విసిరారు. ఇంత జరుగుతున్నా ప్రాంతీయ పార్టీలు ఇప్పటికీ సాధించుకోలేకపోతే రాష్ట్రానికి ఎప్పుడు న్యాయం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. గత కొన్ని దశాబ్దాలుగా లాభాలతో నడుస్తున్న విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేయము అని మాటను ప్రస్తుతం విడుదల చేసిన బడ్జెట్‌లో ఎక్కడ చెప్పలేదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్రంలోని రాష్ట్ర ప్రగతి కోసం, ప్రజల కోసం, ఇక్కడుంటున్న ప్రాంతీయ పార్టీలు గట్టిగా నిలబడగలిగితే కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ సభలో బడ్జెట్ సమావేశాల్లో మీకు అండగా నిలిచి సమావేశాన్ని గళం విప్పుతారని ఆయన పేర్కొన్నారు.

రాక్రిట్ సంస్థ అక్రమాలపై విచారణ జరిపించండి

సిఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఇళ్ల నిర్మాణాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి
- పేరూరు ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తులకు నిధులు కేటాయింపులపై వినతి
- ముఖ్యమంత్రితోపాటు సంబంధిత శాఖ మంత్రులను కలిసిన పరిటాల సునీత

అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇళ్ల నిర్మాణాలపై రాక్రిట్ సంస్థ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి ఫిర్యాదు చేశారు. మంగళవారం ఆమె సిఎం క్యాంప్‌కార్యాలయానికి వెళ్లి అన్ని అంశాలను వివరించారు. అలాగే గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారధిని కలిసి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రాక్రిట్ సంస్థ పేరుతో అప్పటి ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి కాంట్రాక్టు తీసుకున్నారని, అయితే ఇళ్ల నిర్మాణాలు చేయకుండా 200 కోట్ల రూపాయల మేర డబ్బులు కాజేసి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో మొత్తం 3.15 లక్షల జగనన్న ఇళ్లలో 63వేల రాక్రిట్ సంస్థకే కేటాయించగా, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని గృహ నిర్మాణ పనులు అప్పగించారన్నారు. రూ.10లక్షలకు మించిన పనులకు టెండరు విధానాన్ని పాటించాలని నిబంధనలు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రూ.1,100 కోట్ల విలువైన పేదల ఇళ్ల నిర్మాణాన్ని వైకాపా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బంధువు, అనుచరవర్గం డైరెక్టర్లుగా ఉన్న గుత్తేదారు సంస్థ రాక్రిట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి నిబంధనలను కాదని కట్టబెట్టారు. పనులు తీసుకున్నాక అవి కూడా సక్రమంగా చేయలేదన్నారు. అంతేకాకుండా ఇసుక, సిమెంట్, ఐరన్ పేరుతో పెద్ద ఎత్తున నిధుల దోపిడీ జరిగిందన్నారు. కొన్ని చోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేశారని, అలాగే ఒకే పేరుతో పదుల సంఖ్యల్లో ఇళ్లు తీసుకున్నారన్నారు. అవినీతిపై ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన తర్వాత నివేదికను తొక్కి పెట్టారని వీటన్నింటిపై సమగ్ర విచారణ చేయాలని వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కచ్చితంగా విచారణకు ఆదేశిస్తామన్నారు. అలాగే హౌసింగ్ శాఖ మంత్రి పార్థసారధి దీనిపై తీవ్రంగా స్పందించారు. అక్కడే సమావేశంలో ఉన్న హౌసింగ్ సెక్రెటరీతో మాట్లాడి అన్ని వివరాలు సమగ్రంగా అందించాలని సూచించారు.

పేరూరు ప్రాజెక్టుపై సీఎం, మంత్రికి విజ్ఞాపనలు :

రామగిరి మండలంలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు)కు నీరందించే పనులు మళ్లీ ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పరిటాల సునీత వినపతిపత్రం అందజేశారు. 2018లో 804 కోట్లతో పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్టుకు 53కిలోమీరట్ల మేర కాలువ తవ్వి హంద్రీనీవా నుంచి నీరు అందించాలని ప్రతిపాదించామన్నారు. అప్పట్లో నిధులు కూడా కేటాయింపులు జరిగాయన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిని పూర్తిగా గాలికొదిలేశారని, ఒక్క అడుగు కూడా పని చేయలేదన్నారు. పైగా పుట్టకనుమ రిజర్వాయర్‌ను రద్దు చేసి, ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్లను తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే వేలాది మంది రైతులు దీనిపై ఆశలు పెట్టుకున్నారు. చాలా మంది రైతులు భూములుకూడా ఇచ్చారన్నారు. ఆ రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల హామీగా పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్లు నిర్మించి, పేరూరుకు నీరందిస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. దయచేసి వెంటనే ఈ పనులు తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై చంద్రబాబుసానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా పనులు కూడా ప్రారంభిస్తామన్నానరు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్దంచేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు నిర్వాహణకు నిధులు కేటాయించాలని కూడా ముఖ్యమంత్రి జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పేరూరులో ప్రాజెక్టు గత ఐదేళ్లలో నిర్వహణ సరిగా పూర్తి అధ్వాన్న స్థితికి చేరుకుందన్నారు. జలవనరుల శాఖ అధికారులు ప్రాజెక్టును పరిశీలించి, మరమ్మత్తులకు కోటి 26 లక్షలు అవుతుందని అంచనా వేశారన్నారు. ముఖ్యంగా 5, 8 గేట్లు పూర్తిగా విరిగిపోయాయన్నారు. ఇలాంటి సమయంలో ప్రాజెక్టుకు నీరు వస్తే.. పూర్తిగా ఇబ్బంది అవుతుందన్నారు. అందుకే ప్రాజెక్టు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలనికోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.

రామగిరి గురుకుల పాఠశాలను ఇంటర్ వరకు అవకాశం కల్పించండి :

రామగిరి మండల నసనకోటలో ఉన్న మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఇంటర్మీడియెట్ వరకు ఉన్నతీకరించాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, అలాగే సంబంధిత శాఖ సెక్రెటరీకి వినతిపత్రం అందజేశారు. ఇక్కడ 5 నుంచి 10వ తరగతి వరకు ప్రస్తుతం పాఠశాల ఉందని, ఇక్కడ 560 మంది బాలికలు చదువుతున్నారని వివరించారు. వీరు 10వ తరగతి పూర్తి చేసుకున్న తర్వాత ఇంటర్మీడియెట్‌కు వేరే ప్రాంతాలకు వెళ్లలేక చదువు మానేస్తున్నారన్నారు. అందుకే ఇక్కడ పాఠశాలను ఇంటర్మీడియెట్ వరకు పొడిగిస్తే.. వందలాది మందికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే నైట్‌వాచ్‌మెన్‌ను అదనంగా నియమించాలని కోరారు. దీనిపై మంత్రి సవితతోపాటు మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల విభాగానికి సంబంధించిన సెక్రెటరీ కూడా సానుకూలంగా స్పందించారు. దీనిపై అన్ని అంశాలు పరిశీలించే.. వచ్చే ఏడాది నుంచి ఇంటర్మీడియెట్‌కు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ప్రతి వ్యాధికి చికిత్స అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి

- జిజిహెచ్‌లో ఎక్కడా కుర్చీలు ఉండరాదు.. తప్పకుండా ఆసుపత్రిలో డాక్టర్లు ఉండాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త

నగర ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతి వ్యాధికి చికిత్స అందించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పిడియాట్రిక్ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన తలసేమియా ప్రివెన్సెస్ అండ్ మేనేజర్‌మెంట్ ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తలసేమియా ప్రివెన్సెస్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభించడం అభినందనీయమన్నారు. వచ్చే సోమవారం నుండి జిల్లాలో వున్న ప్రతి పిహెచ్‌సి, సిహెచ్‌సి, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రి ఎన్కోర్ సర్టిఫికేషన్ కోసం వెళ్లాలని, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కూడా ఎనీపిహెచ్ సర్టిఫికేటషన్ కోసం వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సోమవారం సమీక్ష ఉంటుందని జిజిహెచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపి ఇక్కడికి రావడం జరుగుతుందని ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెద్ద ఆసుపత్రి అయిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మరిన్ని పనులు చేయాల్సి వుందని ఈ విషయమై ఒక పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆరోగ్యశాఖమంత్రి తమతో మాట్లాడడం జరిగిందన్నారు. తాను ఆరోగ్యశాఖలో పనిచేయడం జరిగిందని స్వయంగా తాను కూడా డాక్టర్ అని కర్ణాటక, తమిళనాడు బార్డర్‌లో వున్న బిఆర్ హిల్స్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో వున్న పిహెచ్‌సిలో ఒక వాలంటీర్‌గా మెడికల్ అధికారిగా పనిచేయడం జరిగిందన్నారు. అక్కడ కొన్ని రోజులు ఎవరూ రాలేదని, తరువాత నిదానంగా వందలాది మంది వచ్చి చికిత్స చేసుకున్నారన్నారు. డాక్టర్లు అంతా వారి విలువను, సమయానికి ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలన్నారు. డాక్టర్లు నిత్యం వారికి కేటాయించిన స్థానంలో కూర్చోవాలని, జిజిహెచ్‌లో ఎక్కడ ఖాళీ కుర్చీలు వుండరాదని తప్పకుండా వారికి కేటాయించిన సమయాల్లో అసుపత్రిలో డాక్టర్లు వుండాలని, ఎలాంటి చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడరాదన్నారు. డాక్టర్లు అందుబాటులో వుండడం చూసి అందరూ దానిని ఫాలో అవుతారని నిలకడగా స్థిరత్వంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు డాక్టర్లు వైద్యసేవలు అందించాలని సూచించారు. సర్వజన ఆసుపత్రిలో వివిధ పనులు చేపట్టాల్సి వుందని, రోగుల కుటుంబాలకు విశ్రాంతి దామం ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ట్రామా కేర్‌లో అదనపు బెడ్స్ ఏర్పాటు చేయాలని, పారామెడికల్ సిబ్బందికి వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, మెడికల్ కళాశాలలో వివిధ శిక్షణలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తలసేమియా ప్రివెన్సెస్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంకు సహకరించిన బెంగుళూరు సంకల్ప్ ఫౌండేషన్ సిఇఒ రాకేష్‌ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో పలు సమస్యలను ఆరా తీశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, బెంగుళూరు సంకల్ప్ ఫౌండేషన్ సిఇఒ రాకేష్, ఆసుపత్రి డిసిఎస్ ఆర్ఎంఒ హేమలత, జిజిహెచ్ పిడియాట్రిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ అండ్ హెచ్ఒడి డాక్టర్ రవికుమార్, గైనకాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్ఒడి డాక్టర్ శంషాద్‌బేగం, ఆర్ఎంఒ పద్మజ, పలువురు డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పి చైర్మన్‌కు భద్రత తొలగింపుపై సర్వత్రా విమర్శలు

బిసి మహిళా ప్రతినిధి రక్షణపై నిర్లక్ష్యమా..?

అనంతపురం సిటీ, జులై 23 ప్రభాతవార్త

జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మకు భద్రత తొలగింపుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా పరిషత్ చైర్మన్‌గా బిసి మహిళ అయిన బోయ గిరిజమ్మ కొనసాగుతున్నారు. మరో రెండేళ్లకుపైగా ఆమెకు చైర్మన్‌గా కాల పరిమితి ఉంది. జడ్పి చైర్మన్‌గా జిల్లాలో అనేక ప్రాంతాల్లో పర్యటించడమే కాకుండా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. మహిళ కావడం, ప్రభుత్వ కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే కార్యక్రమంలో పాల్గొనాల్సిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో భద్రతా సిబ్బంది ఉంటే కొంత వరకు ఆమెకు రక్షణగా భద్రతా సిబ్బంది ప్రజలను కట్టడి చేసే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మరో రెండేళ్లపాటు కాల పరిమితి ఉన్నప్పటికీ మహిళ అని చూడకుండా పదవిని గౌరవించకుండా ఏ విధంగా, మహిళా జడ్పి చైర్మన్‌కు భద్రతను తొలగిస్తారన్న విమర్శలు బిసి సంఘాల నుంచే కాకుండా అన్ని వర్గాల నుంచి వ్యక్తం అవుతోంది. కేవలం రాజకీయ కారణాలతోనే జడ్పి చైర్మన్‌కు భద్రత తొలగించారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే భద్రత తొలగింపుపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కలిసి జడ్పి చైర్మన్ తనకున్న సమస్యలను వివరించినట్లు తెలుస్తోంది. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రత తొలగించినట్లు జిల్లా అధికారులు ఆమెకు తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు తన భద్రత తొలగింపుపై హై కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని జడ్పి చైర్మన్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బిసి మహిళ అయిన జడ్పి చైర్మన్‌కు ఏకపక్షంగా ప్రస్తుతం ఉన్న 1+1 భద్రతను తొలగించడం పట్ల బిసి సంఘాలు సైతం తమ నిరసనను వ్యక్తం చేసే అవకాశాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈవిఎం యంత్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చేతన్

ఈవిఎంలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ధర్మవరం రూరల్, జులై 23 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తనిఖీల్లో భాగంగా మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవిఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఈవిఎం గోడౌన్‌లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవిఎం గోదాములోపల భద్రపరిచిన ఈవిఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉపయోగించుటకు వీళ్లు కానీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను మొత్తం 243, 42 బ్యాలెట్ యూనిట్స్, 53 కంట్రోల్ యూనిట్లు, 143 వివి ప్యాట్ నెంబర్లను ఇఎంఎస్ సాఫ్ట్‌వేర్ పద్ధతి ద్వారా స్కాన్ చేసి ఈవిఎంలు ప్రోటోకాల్ పాటిస్తూ ప్రత్యేక పోలీసు బందోబస్తుతో ఎన్నికల నిబంధనల మేరకు వాటిని బెంగుళూరులో గల బెల్ కంపెనీకి మరమ్మత్తుల నిమిత్తం పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఒ వెంకట శివరామిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిటి మైనుద్దీన్ స్థానిక తహశీల్దారు రమేష్, పుట్టపర్తి ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి

నీటి పంపింగ్‌కు నత్తనడకన ఏర్పాట్లు..!

- అధికారులకు అందుబాటులోకి రాని సీపీడబ్ల్యూ స్కీమ్ సబ్ కాంట్రాక్టర్
- మోటార్ల మరమ్మతులు, ఇతరత్రా పనులకై రూ.2 లక్షల కోసం ప్రతిపాదనలు
- స్కీమ్‌లో పనిచేసే 23 మంది కార్మికులకు 7 నెలలుగా అందని జీతాలు
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించినా వేగం పుంజుకోని పనులు
- జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోకపోతే కొనసాగనున్న నీటి కష్టాలు

నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని పంప్‌హౌస్‌లో మోటార్ల రన్నింగ్ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈ ఫమిదా

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి హెచ్ఎల్‌సీ నీటిని పంపింగ్ చేసుకోవడానికి ఏర్పాట్లు వేగం పుంజుకోవడంలేదు. నియోజకవర్గంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి హెచ్ఎల్‌సీ నీటిని పంపింగ్ చేసుకోవడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్వయంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే కలెక్టర్ ఆదేశాలతో అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషాతో కలిసి ఈనెల 19న నింబగల్లు సీపీడబ్ల్యూ సీ ్కమ్‌లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను సందర్శించడం మినహా నీటి పంపింగ్ ఏర్పాట్లలో ఎలాంటి పురోగతి లేదని చెప్పాలి. హెచ్ఎల్‌సీకు నీటి విడుదల తేదీలు ముందుగానే అధికారులు వెల్లడించినా ఆలోపే నీటి పంపింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసుకోవడానికి పుష్కలంగా సమయం ఉన్నా గత ఒకటి రెండు రోజుల నుండి మాత్రమే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏర్పాట్లపై దృష్టి పెట్టడం ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే...

ఈనెల 22న తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు నీటిని విడుదల చేయగా ఆ నీరు చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువు నుండి నింబగల్లువద్ద హెచ్ఎల్‌సీ ప్రధాన కాలువపైగల రెగ్యూలేటర్‌కు చేరుకోవడానికి మరో నాలుగైదు రోజులు సమయం పట్టే పరిస్థితులు ఉన్నాయి. అయితే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఆలోపే పంపింగ్ కోసం సర్వం సిద్ధం చేసుకోవడం అనుమానంగానే కనిపిస్తోంది. సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌లోని మోటార్లు, ఫిల్టర్ బెడ్లు, సైఫన్ సిస్టంను సిద్ధం చేసుకోవడానికి పుష్కలంగా సమయం ఉన్నా అధికారులు మాత్రం చేతులు కాలాక అకులు పట్టుకున్న చందంగా టీబీ డ్యాం నుండి హెచ్ఎల్‌సీకు నీటిని విడుదల చేసిన తరువాత దృష్టి పెట్టడం విమర్శలకు తావిస్తోంది. నీటి పంపింగ్‌కు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత కల్గిన సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన సబ్ కాంట్రాక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు అందుబాటులో రాకపోవడంతో అధికారులు కాలువలో నింబగల్లు వద్దకు నీరు చేరుకునేలోగా అన్ని సిద్ధం చేసుకోవడానికి అవస్థలు పడాల్సి వస్తోంది. నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని 3 పంప్‌హౌసుల్లో 50 హెచ్‌పీ సామర్థ్యంగల ఒక మోటారు, 40 హెచ్‌పీ సామర్థ్యంగల రెండు మోటార్లు, 30 హెచ్‌పీ సామర్థ్యంగల 3 మోటార్లు, 25 హెచ్‌పీ సామర్థ్యంగల ఒక మోటారు ఉంది. ఈ మోటార్లను వినియోగించి నెలలు గడుస్తుండగా అవి ఇప్పుడు పని చేస్తాయో లేదో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలోనే గత రెండు రోజులుగా అధికారులు ఈ మోటార్లకు గ్రీసింగ్ చేయించి రన్ చేసిన తరువాత సాంకేతిక సమస్యలను గుర్తించే పనిలో పడ్డారు. స్కీమ్‌లోని 5 ఫిల్టర్ బెడ్లు ఉండగా పాచిపట్టి అవి పూర్తిగా పాడైపోగా వాటి మరమ్మతులకు ఇదివరకే టెండర్లను పిలిచినా ఎవరూ రాకపోవడంతో వాటి పరిస్థితి అధ్వాన్నంగానే ఉంది. అయితే అధికారులు మాత్రం పాచి పట్టిన ఫిల్టర్ బెడ్లలోని ఇసుకను తొలగించి

మిగతా 2లో..

హంద్రీనీవా కాలువ మరమ్మతులు చేసి చెరువులన్నీ నింపాలి

-జలసాధన సమితి విజ్ఞప్తి

వినతిపత్రం అందచేస్తున్న జలసాధన సమితి

హిందూపురం టౌన్, జూలై 23 ప్రభాతవార్త

హంద్రీనీవా కాలువ మరమ్మతులు పూర్తి చేసి మడకశిర బ్రాంచ్ కెనాల్ కింద వున్న అన్ని చెరువులు నింపాలని మైనర్ ఇరిగేషన్ శాఖ డిఇ యోగానందకు జలసాధన సమితి సభ్యులు మంగళవారం వినతిపత్రం అందచేశారు. హంద్రీనీవా కాలువ పూడికతో నిండిపోయిందని కంప చెట్లు భారీగా పెరిగాయని, కావునా పూడికను తీసి మడకశిర బ్రాంచ్ కెనాల్ కింద వున్న అన్ని చెరువులు ఈ వర్షాకాలంలో మొదటి దశలోనే నింపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఇని సమితి సభ్యులు శ్రీనివాసులు, వెంకటరామిరెడ్డి, రామకృష్ణ, గంగిరెడ్డి, తదితరులు కోరారు. ఈ విషయం నీటిపారుదలశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని డిఇ తెలియచేశారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లో 265 చెరువులు నింపాల్సి వుండగా కేవలం 35-40 చెరువులు మాత్రమే నింపుతున్నారని కావునా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, పెనుకొండ ఎమ్మెల్యే, మంత్రి సవిత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేక చొరవ తీసుకుని మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేసి 265 చెరువులు నింపడానికి పిల్ల కాలువలను ఏర్పాటు చేసి సాగు, తాగునీటి రంగాలకు మేలు చేయాలని వారు కోరారు.

ఆలయ నిర్మాణానికి రూ.2,01,116 విరాళం

విరాళం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, జూలై 23 ప్రభాతవార్త

దేవదేవుడు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి శరవేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. పట్టణంలోని గాంధీ సర్కిల్ ఎదురుగా ఆలయనిర్మాణానికి బిల్వా జ్యువెలర్స్ నవీన్‌కుమార్ 2,01,116 రూపాయల విరాళం అందచేశారు. 2 లక్షలకు పైగా విరాళం ఇవ్వడంతో శాశ్వత ట్రస్టీగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నిమ్మకాయల రాము, డైరెక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

దానిమ్మతోటలను పరిశీలించిన హెచ్ఓ

దానిమ్మతోటలో రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

శెట్టూరు, జులై 23 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో మంగళవారం హెచ్ఓ, విహెచ్ఏ క్షేత్రస్థాయిలో రైతులకు, సంబంధించి, పలు దానిమ్మ తోటలను పరిశీలించిన రైతు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించడం జరిగింది. సిరులు కురిపించేటటువంటి పంట దానిమ్మ ఈ పంటను రైతులు చాలా జాగ్రత్తగా పంటనుకాపాడుకోవాలని ఎప్పటికప్పుడు అధికారులు ఇచ్చేటువంటి సూచన సలహాలను తప్పక రైతులు పాటించాలని, తమ పంట నమోదు వివరాలను ఆర్‌బికెలో, జ్వరాలను నమోదు చేయవలసిందిగా తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అధికారులు అందుబాటులో ఉంటారని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ గౌసియా బి.హెచ్ఎ.మంజునాథ్, రైతులు తిప్పేస్వామి, శేఖర్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

మిస్ అయిన వ్యక్తి దృశ్యం

శెట్టూరు, జులై 23 ప్రభాతవార్త

ఈడిగ తిమ్మరాజు (29) తండ్రి లేట్ శంకరప్ప, తాళ్లకెర గ్రామం గుమ్మఘట్ట మ ండలం అను అతను గత ఆరు సంవత్సరాల నుంచి శెట్టూరు గ్రామంలో ల్యాబ్ టెక్నీషియన్ గా షాప్ పెట్టుకని జీవనం చేస్తున్నాడని అయితే ప్రతిదినం ఉదయం షాప్‌కు పోయి సాయంత్రం తిరిగి ఇంటికి తిరిగి వచ్చే వాడని ఈ క్రమంలో 21 జులై 2024 తేది ఉదయం తన గ్రామం నుంచి శెట్టూరకు వచ్చినాడని అయితే మధ్యాహ్నం తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఇంటికి వస్తున్నాను అని చెప్పినాడని అయితే తిరిగి ఇంటికి రాలేదని వారికి అనుమానం వచ్చి వారి బంధువుల గ్రామంలో చుట్టుపక్కల వెతికినా కనపడలేదని అంతట దేవరాజు (26) తండ్రి లేట్ శంకరప్ప, తాళ్లకెర గ్రామ గుమ్మఘట్ట మ ండలం అను అతని ఫిర్యాదు మేరకు శెట్టూరు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. తిమ్మరాజు ఆచూకీ ఎవరికైనా తెలిసినా వెంటనే ఈ కింది నెంబర్లకు తెలియజేయాలని శెట్టూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నెంబర్ 9346917104, సిఐ 9440796818కు తెలియజేయాలని వారు తెలిపారు.

సిఐటియు మండల కమిటీ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు.

గోరంట్ల జులై 23 ప్రభాతవారత్త

శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని మాధవరాయ గుడి ఆవరణలో సిఐటియు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్, జిలాకల ఉపాధ్యక్షులు పెడపల్లి బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సిఐటియు మండల కమిటి ఎన్నిక కన్వీనర్ కమల్ భాషా, కో కన్వీనర్ గంగాధర్ ను పది మంది కమిటి సభ్యులను ఎన్నుకొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరంట్ల మండలంలో ఉన్నటువంటి కార్మికులను ఐక్యం చేసి వాని సమస్యలు పరిష్కరం దిశగా పోరాటంలో ముందుండి కార్మికులకు అండగా ఉండి ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యునియన్ నాయకులు రవి రాము, ఈశ్వరమ్మ అంగన్వాడీ వర్కర్స్ యునియన్ నాయకులు నాగజ్యోతీ పద్మ, ప్రమీల, ఆటో, యునియన్ నాయకులు వల్లి భాష, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓడిఎస్ ప్లస్ సాధనకు గ్రామ ప్రజలు సహకరించాలి

- పంచాయితీ కార్యదర్శి హేమంత్‌రాజ్

సమావేశంలో మాట్లాడుతున్న పంచాయితీ కార్యదర్శి హేమంత్‌రాజ్

రాయదుర్గం రూరల్, జూలై 23 ప్రభాతవార్త:

ఓడిఎస్ ప్లస్ సాధనకు రాజీలేని పోరాటాల అంశాలపై అందరూ సహకరించాలని మల్లాపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి హేమంత్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం గ్రామ సచివాలయంలో సర్పంచ్ వెంకటమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి ఖచ్చితంగా మరుగుదొడ్లు నిర్వహించుకోవాలని, వాటిని 100%వాడుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకూడదని, అలా చేయడం వల్ల వ్యాధులు ప్రబిలే అవకాశాలు ఉంటాయన్నారు. గ్రామంలో పాఠశాలలకు మరియు అంగన్వాడీ కేంద్రంలో, గ్రామ సచివాలయంలో తప్పనిసరిగా మరుగుదొడ్లను వాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీ శోభ మాట్లాడుతూ నీళ్లు లేవని, మాకు నీళ్లు కావాలంటే దాదాపు బిందెల సహాయంతో మా ఆయా తీసుకురావాల్సి వస్తుందని పేర్కొన్నారు. మల్లాపురం తాండ మంజులబాయి మా సెంటర్‌కు నీళ్లు సరఫరా లేదని మరియు విద్యుత్ సరఫరా కూడా లేదని దయచేసి మా సమస్యలను పట్టించుకోవాలని, పిల్లల ఆరోగ్య రీత్యా గ్రామ కార్యదర్శితో మోరపెట్టుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీ సమస్య ఉందని, డ్రైనేజీ ఏర్పాటు చేసి గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు కోరారు. మాజీ సర్పంచ్ మాన్నేష్‌నాయక్ మాట్లాడుతూ మల్లాపుం తాండాకు వెళ్లే బీటి రోడ్డు గతంలో కురిసిన వర్షాల వల్ల కోతకు గురైందని దీనివల్ల గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, దయచేసి ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోగప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ వాల్మీకి సిద్దప్ప, వీఆర్ఓ కిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పందుల బెడద తొలగించండి

నగర పంచాయితీ కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న కౌన్సిలర్ నరసింహరాజు

మడకశిర టౌన్, జులై 23 ప్రభాతవార్త

పట్టణంలో 15, 16 వార్డులలో పందుల సమస్య ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు విష జ్వరాలు ప్రబలుతున్నాయని కౌన్సిలర్ నరసింహరాజు తెలిపారు. ముఖ్యంగా మంగళవారం ఈ సందర్భంగా కౌన్సిలర్ నరసింహరాజు మాట్లాడుతూ.. పట్టణంలో కోటవీధి, మారుతినగర్, ఆరెపేట, తదితర వార్డులలో పందులు

15వ వార్డులో పందుల స్వైర విహారం

వాటర్ ట్యాంకుల వద్ద చెత్త కుండీల వద్ద వీధుల్లో స్వైర విహారం చేయడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారి దోమలు విజృంబిస్తున్నాయని, అసలే వర్షాకాలం కావడంతో దోమల కారణంగా అంటురోగాలు సోకే అవకాశం ఉందని భయాందోళనలతో కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రంగస్వామికు అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ.. పందుల యజమానులను పిలిపించి ప్రజానివాసానికి దూరంగా పందులను ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

సచివాలయ ఉద్యోగస్తులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న నోడల్ ఆఫిసర్ శివారెడ్డి

గోరంట్ల జులై 23 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా 20 సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించిన ప్రజలకు అందుబాటులో ఉండాలని సత్యసాయి జిల్లా గ్రామ సచివాలయాల నోడల్ ఆఫిసర్ శివారెడ్డి స్పష్టీకరించారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ భవనంలో బుధవారం సచివాలయ ఉద్యోగులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నొడల్ ఆఫీసర్ శివారెడ్డి మాట్లాడుతూ ఇటీవల సచివాలచాల ఉద్యోగులు విధులకు గైర్హాజరవుతున్నారని దీనిపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని వెల్లడించారు. ప్రతి సచివాలయ ఉద్యోగి సమయ పాలన పాటించి బయోమెట్రిక్ విధానంలో హాజరుకావాలని సూచించారు. అలాగే సచివాలయంకు వచ్చే ప్రజల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అసత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇఒఆర్‌డి సుధాకర్ పాలనాధికారి సూర్యనారాయణ, సినియర్ సహాయకులు నవీన్ కుమార్, నిరంజన్ రెడ్డి సతీష్ కుమార్ సచివాలయ కార్యదర్శులు సంక్షేమ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి

నీటి పంపింగ్‌కు నత్తనడకన ఏర్పాట్లు..!

మొదటిపేజి తరువాయి.... బెడ్లను ఆరమెట్టి మళ్లీ అదే ఇసుకను అందులో వేయిస్తుండగా ఫిల్టర్ బెడ్లు నీటిని శుద్ధి చేయడం అనుమానంగా కనిపిస్తోంది. స్కీమ్‌లో హెచ్ఎల్‌సీ కాలువ నుండి నేరుగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ చేసుకోవడానికి ఒక సిస్టం, కాలువ నుండి ఓపెన్‌వెల్ అక్కడి నుండి ఫిల్టర్ బెడ్లకు నీటిని అందించే సైఫన్ సిస్టం మరొకటి ఉందని అధికారులు చెబుతున్నా వాటి పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మోటార్ల మరమ్మతులు, పిల్టర్ బెడ్లు, సైఫన్ సిస్టం తదితర వాటిని సిద్ధం చేయడానికి అత్యవసరంగా కనీసం 2 లక్షల రూపాయలు అవసరం అవుతుందని తెలుస్తుండగా స్కీమ్ సబ్ కాంట్రాక్టర్ (జేబీఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు మెయిల్ కాం ట్రాక్టర్) అందుబాటులోకి రాకపోవడంతో నిధుల కోసం ఇక్కడి అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ డివిజినల్ అధికారులకు 2 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయాలని లేక రాశారు. వారు నిధులు మంజూరుచేసి హెచ్ఎల్‌సీ కాలువ నుండి నీటిని పంపింగ్ చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయడం ఎప్పటికి పూర్తవుతుందన్న ప్రశ్న తలెత్తుతోంది. ఉరవకొండ నియోజకవర్గంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోని హెచ్ఎల్‌సీ నీటిని పంపింగ్ చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని స్వయంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే వాస్తవానికి అనుకున్నంత వేగంగా సీపీడబ్ల్యూ స్కీమ్‌లో నీటి పంపింగ్‌కు ఏర్పాట్లు జరుగడంలేదని స్పష్టమవుతోంది. కేవలం రెండు రోజులుగా మాత్రమే పంప్ హౌసుల్లోని 7 మోటార్లను రన్ చేసి వాటి పనితీరును తెలుసుకునే ప్రయత్నాలు జరుగుతుండగా పాత మోటార్లు రన్నింగ్‌లో ఆగిపోతే వాటి స్థానంలో రన్ చేయడానికి స్పేర్ (అదనపు మోటార్లు) మోటార్ల ఊసే లేదని స్పష్టమవుతోంది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని నీటి పంపింగ్‌కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టని పక్షంలో కాలువలో నీళ్లు ఉన్నా సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ ఆలస్యమై ఉరవకొండ ప్రజల తాగునీటి కష్టాలు కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

పొజీషన్ సర్టిఫికేట్ జారీపై తహశీల్దార్ విచారణ

-ఎస్.కె.కేశవనాయక్ పిర్యాదుపై స్పందన

రూపానాయక్ తండాలో విచారణ నిర్వహిస్తున్న ఇంచార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

వజ్రకరూరు మండల పరిధిలోని రూపానాయక్ తండా గ్రామంలో ఒక మహిళకు పొజీషన్ సర్టిఫికేట్ జారీ చేయడంపై మంగళవారం ఇంచార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్ విచారణ చేపట్టారు. తనకు చెందిన గ్రామంలోని సర్వే నంబర్ 70లోని భూమిలో తనకు తెలియకుండా అన్యాయంగా గత ఏడాది యశోదబాయి అనే మహిళకు పొజీషన్ సర్టిఫికేట్ జారీ చేశారని గ్రామానికి చెందిన ఎస్.కె.కేశవనాయక్ పిర్యాదు చేసిన క్రమంలో ఈ విచారణకొనసాగింది. విచారణఅధికారి ముందు పిర్యాదుదారు తన వాదనను వినిపిస్తూ రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి తన భూమిలో 17 మందికి పట్టాలు ఇచ్చి ఆపై జిల్లా అధికారుల సూచనల మేరకు వాటిని రద్దు చేశారని అదే క్రమంలో గత ఏడాది యశోదబాయి మహిళలకు పొజీషన్ సర్టిఫికేట్ జారీ చేయడం దారుణమన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వీఆర్ఓ, గ్రామ సర్వేయర్ నుండి విచారణ నివేదిక అందిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

కలెక్టర్ ఆదేశాలతో ఆర్ఎంపి క్లీనిక్‌ల పరిశీలన

అమరాపురం, జూలై 23 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వున్న ఆర్ఎంపి క్లీనిక్‌లను జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు హేమావతి వైద్యాధికారి డాక్టర్ భార్గవ్, సిబ్బంది మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమరాపురం, హేమావతి, శివరం, ఆలదపల్లి, బసవనపల్లి, తదితర గ్రామాల్లో వున్న ఆర్ఎంపి క్లీనిక్‌లను పరిశీలించి ఆర్ఎంపి డాక్టర్ల రికార్డులను ప్రభుత్వ అనుమతులను పరిశీలించినట్లు డాక్టర్ భార్గవ్ తెలిపారు. ముఖ్యంగా ఆర్ఎంపి డాక్టర్లు సెలీన్ వేయడంగాని, యాంటిబయోటిక్ ఇంజక్షన్లు వాడకం, అత్యవసర రోగులను పరిశీలించడం వంటివి చేయరాదని కేవలం ప్రభుత్వ చికిత్స మాత్రమే చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో ఆర్ఎంపి సర్టిఫికెట్లు లేకుంటేనే చికిత్స కేంద్రాలను నడుపుతున్నట్లు కొందరు సర్టిఫికెట్ వున్నా కూడా రెన్యువల్ చేసుకోలేదని ఇదే విషయాన్ని జిల్లా అధికారులకు వారిచ్చిన అదేశాలకు అనుగుణంగా ప్రోఫార్మా అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమావతి, అమరాపురం, పిహెచ్‌సిల సూపర్‌వైజర్లు నాగరాజు, చంద్రశేఖర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జలధికి తరలిన పుట్టపర్తి పీర్లస్వాములు

పుట్టపర్తి రూరల్ జులై 23 ప్రభాతవార్త

జలధి వెలుతున్న పీర్ల స్వాములు.

సర్వమతాలకు నిలయమైన శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో మంగళవారం జలధి కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలు భక్తి శ్రద్ధలతో పీర్ల స్వాములను జలధికి తరలించారు. ఉదయం నుండి చావిడిలో పీర్ల స్వాములకు భక్తిత శ్రద్ధలతో మహిళలు, పూజలు నిర్వహించారు. అనంతరం యువకులు అగ్నిగుండం చుట్టూ అల్లావ్ తొక్కుతూ కేకలు, ఈలలు వేస్తు కేరింతు కొట్టారు. పీర్ల చావిడి వద్ద ముస్లిం మత గురువులు పీర్లను ప్రత్యేకంగా అలకరించి ఊరేగింపుగా జలధికి తరలించారు. ఈ వేడుకల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు, యువకులు షామీర్, షాకీర్, అల్లాబకాష్, జావిద్, ఫయాజ్, షెహ్నావలి, లతో పాటు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. పుట్టపర్తి మండల గ్రామలైన కొట్లపల్లి, బొంతలపల్లి, కంబాలపర్తి, గ్రామాల్లో సైతం మంగళవారం జలధి కార్యక్రమం నిర్వహించారు.

మోపిడి సచివాలయంలో ఆధార్ ప్రత్యేక శిబిరం తనిఖీ

-సిబ్బందికి సూచనలిచ్చిన ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపిడి గ్రామ సచివాలయంలో మోదలైన ఆధార్ ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు మాట్లాడుతూ ఆధార్ ప్రత్యేక శిబిరాలు 23వ తేదీ నుండి 26 వరకు షెడ్యూల్ మేరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజలందరూ ఆధార్ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకునే విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి జయరాములు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వైభవంగా వేములవాడ భీమలింగేశ్వరస్వామి రథోత్సవం

-వేలాదిగా తరలివచ్చిన భక్తజనం, సాంప్రదాయ బద్ధంగా పూజలు

-నేడు కుడుముల ఆట, గరుడోత్సవం, రేపు వసంతోత్సవం



భక్తజన సందోహం మధ్య కొనసాగుతున్న భీమలింగేశ్వరస్వామి రథోత్సవం, ఇన్‌సెట్‌లో ప్రత్యేకాలంకరణలో వేములవాడ భీమలింగేశ్వరస్వామి మూలవిరాట్

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

విడపనకల్లు మండల పరిధిలోని గడేకల్లు గ్రామంలో వెలసిన వేములవాడ భీమలింగేశ్వరస్వామి రథోత్సవం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆషాడ శుద్ధ విధియ మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం 4 గంటల సమయంలో పూలు, అరటి గెలలతో ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మరథంలో మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ భీమలింగేశ్వరస్వామి ఉత్సవమూర్తిను కొలువుదీర్చి భీమలింగేశ్వర పాహిమాం అంటూ భక్తులు రథాన్ని లాగారు. ఆద్యంతం సంప్రదాయ బద్ధంగా జరిగిన రథోత్సవ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామాలు, కర్నాటక ప్రాంతం నుండి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో గ్రామం కిటకిటలాడింది. బుధవారం సాయంత్రం కుడుముల ఆట, రాత్రి గరుడోత్సవం, గురువారం వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని భక్తులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి, ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ ఖాజాహుసేన్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

ప్రోటోకాల్ పాటించకుండా అవమానపర్చారు..!

-వజ్రకరూరు మేజర్ పంచాయతీ దళిత సర్పంచ్ మోనలిసా

-ఎంపీడీఓ ఛాంబర్‌లో నేలపై కూర్చొని నిరసన

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

ఎంపీడీఓ ఛాంబర్‌లో నేలపై కూర్చొని నిరసన తెలుపుతున్న దళిత మహిళా సర్పంచ్ మోనలిసా

ప్రజలచేత ఎన్నుకోబడిన తనను అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా అవమానపర్చడం బాధాకరమని వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మోనలిసా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వజ్రకరూరు మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ ఛాంబర్‌లో వజ్రకరూరు సర్పంచు మోనలిసాతోపాటు చాబాల సర్పంచ్ జగదీష్, వార్డు సభ్యులు మధుసూదన్, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెంజిమన్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, బంజారా నాయకులు సామానాయక్‌లు నేలపై కూర్చొని బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనలిసా మాట్లాడుతూ వజ్రకరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారికంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన అధికారులు తనను ఆహ్వానించకుండా అవమానపరా ్చరని వాపోయారు. తాను దళిత సర్పంచునన్న కారణంగా అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేజర్ పంచాయతీల్లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మారుమూల గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని అర్థమవుతోందన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులుకు బోర్ మెటీరియల్ కావాలని అడిగితే ఇచ్చేది లేదు నీకు దిక్కున్నచోట ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ మండిపడ్డారని వాపోయారు. దళిత మహిళా సర్పంచ్‌పట్ల ఆయన తీరు బాధాకరమన్నారు. సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఉపాధిహామీ ఏపీఓ లక్ష్మీకాంతబాయిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ విజయలలితకు రాతమూలకంగా పిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఎంపీడీఓ సూపరింటెండెంట్, ఏపీఓలను పిలిపించి ఎంపీడీఓ మందలించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వడంతో వారు ఆందోళన విమరించారు.

తెగిపడిన విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయమంటే డబ్బులడుగుతున్నారు..!

- విద్యుత్‌శాఖ సిబ్బందిపై మండిపడుతున్న 8వ వార్డు ప్రజలు

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

తెగిపడిన 11 కేవీ విద్యుత్ తీగల దృశ్యం

తెగిపడిపోయిన విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయమంటే విద్యుత్ శాఖ సిబ్బంది ఇంటికి 50 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని పట్టణంలోని 8వ వార్డు ఎదురుబసవన్న గుడి ప్రాంత కాలనీ ప్రజలు వాపోతున్నారు. కాలనీలో మంగళవారం మధ్యాన్నం ఉన్న ఫలంగా 11 కేవీ విద్యుత్ తీగలు తెగిపడ్డాయని అదృష్టవశాత్తు ఎవరీ ఏమీ ప్రమాదం జరుగలేదన్నారు. విద్యుత్ తీగలు తెగిపడిన విషయాన్ని విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేయడంతో సిబ్బంది అక్కడికి చేరుకొని విద్యుత్ తీగలు సరిచేయాలంటే చెట్ల కొమ్మలు కొట్టించాలని మీరు ఇంటికి 50 రూపాయల చొప్పున ఇస్తేతప్ప మరమ్మతులు చేయమని చెప్పి వెళ్లిపోయారన్నారు. విద్యుత్ తీగలు తెగిపడితే కాలనీవాసులు డబ్బులెందుకివ్వాలని విద్యుత్‌శాఖ సిబ్బంది ఇలా బరితెగించి డబ్బులడగటం దారుణమన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయించి కాలనీను అంధకారం నుండి బయట పడేయాలని కోరుతున్నారు.

నేడు జాషువా వర్ధంతి వేడుకలు

జాషువా వర్ధంతి ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో

నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, కవితా విశారధ, పద్మభూషణ్, డాక్టర్ గుర్రం జాషువా 53వ వర్ధంతి వేడుకలు 24 బుధవారం 2024న జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో జరుగుతాయి. ఉదయం 9 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటుకు ఎదురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి అనంతపురం జిల్లాలోని ప్రముఖ సాహితీ వేత్తలు, పెద్దలు, జాషువా అభిమానుల చేత పుష్ప మాలంకరణ జరుగుతుందని, అలాగే 11 గంటలకు జాషువా సాహిత్యంపై ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ సెమినార్ హాల్‌లో సాహిత్య సదస్సు జరుగుతుంది. జాషువా సాహిత్యంపై నిర్ణయించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం ఇదే కార్యక్రమంలో జరుగుతుంది. కావున సాహితీ వేత్తలు, జాషువా సాహిత్య అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు, మేధావులు హాజరై సభను విజయవంతం చేయాలని జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్.నాగలింగయ్య, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అకడమిక్ కన్సల్టెంట్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు అండగా వైఎస్ఆర్‌సిపి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.వి.నారాయణ

పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నేతలు

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అన్యాయం జరిగితే వైఎస్ఆర్‌సిపి అండగా ఉద్యమిస్తామని వైఎస్ఆర్‌సిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.వి.నారాయణ హెచ్చరించారు. మంగళవారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడు తక్షణమే రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని రైతులకు పెట్టుకొరకు తక్షణం అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమా చేయాలని డిమాండ్ చేశ్శారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైసీపీ నేతలు చెన్నకేశవ యాదవ్, చితంబర రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లాకార్యదర్శి రవినాయక్, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

పశువులను పీడిస్తున్న ముద్ద బొబ్బ వ్యాధి

కూడేరు, జులై 23 ప్రభాతవార్త

పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ముద్దలాపురం పంచాయితీ ముద్దలాపురం గ్రామంలో మంగళవారం రోజున పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఉదయం 7:00 గంటలకు పశువులకు ముద్దబొబ్బు వ్యాధి సోకిన పశువులకు పశువైద్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలను వేశారు. వాతావరణం లోని మార్పులు కారణంగా సీజన్‌లో గాలి ద్వారా పశువులకు ప్రబలే వ్యాధులు పట్ల నిఘా ఉంచామని ముద్దబొబ్బు వ్యాధి ద్వారా వేరే పశువులకు వ్యాధి సోకకుండా ఆయా గ్రామాలలో ఎక్కడికక్కడ ప్రత్యేక క్యాంపులను నిర్వహించి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నామని వ్యాధి సోకిన పశువులు వ్యాధి పూర్తిగా నయమయేంత వరకు ఒకే చోట ఉండేలా చూసుకోవాలని లేదంటే గాలి ద్వారా వేరే పశువులకు ముద్దబొబ్బు వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పశువుల రైతులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై కుంచెపు గంగాధర్ హర్షం

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేతలు

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై బిజెపి ఓబిసి జిల్లా ఉపఅధ్యక్షులు కుంచెపు గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రాధాన్యత కల్పించిందని, అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు ఆర్థిక సాయం ప్రకటించిందన్నారు. అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు ఇవ్వడానికి కూడా కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసిందని, పోలవరం పూర్తి చేయడానికి పెద్దపీట వేశారని, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాం ధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ క ఇంద నిధులు, విశాఖ, చెన్నై కారిడార్, కోపర్తి, హైదరాబాద్, బెంగుళూరు కారిడార్‌లో ఓరువకల్లుకు నిధులు కేటాయించడంపై దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాంకు బిజేపి నాయకులు శ్రీనివాసులు, నరేష్ భార్గవ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వాల్మీకి సంఘం మండల అధ్యక్షులుగా ఎన్.హరి

ఎన్.హరివాల్మీకి

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం మండల అధ్యక్షునిగా శింగనమల మండలానికి చెందిన నల్లబోతుల హరి వాల్మీకిని నియమించినట్లు రాష్ట్ర సెక్రెటరీ కేశవ తెలిపారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. మండల వాల్మీకి సంఘం అధ్యక్షునిగా ఎంపికైన హరి వాల్మీకి భవిష్యత్తులో మండలంలో వాల్మీల ఎస్టీ పునరుద్ధరణ కోసం పాటు పడతారని, వాల్మీకుల అభివృద్ధి కొరకు కృషి చేస్తారని ఆయన తెలిపారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన శశిధర్‌కుమార్

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

వి.శశిధర్‌కుమార్

జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మండల పరిధిలోని పెరవలి జిల్లా పరిషత్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి వి.శశిధర్‌కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, పిడి నరసింహారెడ్డిలు తెలిపారు. ఆగస్టు నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాస్థాయిలో ఎంపికైన వారు ఆడుతారని వారు తెలిపారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన శశిధర్‌కుమార్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

దళితుల నుంచి పెత్తందారుల భూ కబ్జా

- సర్వే నెంబర్ 27లో నిగ్గు తేల్చండి - వివాదాస్పదంగా జడ్పిటిసి భూమి

- మా భూమి కబ్జా చేశారంటూ దళితుల ఆక్రందన

- మా భూమి మాకు ఇప్పించండి అంటూ అధికారులకు వేడుకోలు

భూమి మాదంటూ చెబుతున్న రైతులు

కూడేరు, జులై 23 ప్రభాతవార్త

కూడేరు మండలం కడదరకుంట గ్రామంలో 10.99 ఎకరాల భూమి వివాదస్పదంగా మారింది. ఈ భూమి తనదేనని దౌర్జన్యం చేసి అక్రమంగా ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారంటూ ఓ దళిత కుటుంబం న్యాయం చేయమంటూ రెవెన్యూ, పోలీసు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కాదు ఈ భూమి మాకు ప్రభుత్వం అసైన్డ్ చేసిందని రెండు కుటుంబాలు చెబుతున్నాయి. ఆ రెండు కుటుంబాలు ఒకరు ప్రజాప్రతినిధి మరొకరు ఒప్పంద దారులు కాగా మరొకరి కుటుంబంలో ఉన్న అధికారి ప్రబుత్వ ఉద్యోగి ఉన్నారు. దీనితో వివాదం మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. కూడేరు సర్వే నెంబర్ 27లో 10.99 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి ఆర్.హెచ్ పేజీలో చకారి కొక్క మారెప్ప పేరిట నమోదైంది. 1959లో చకారి కొక్క మారెప్ప అవిలికొండ సిద్దప్ప అనే వ్యక్తికి 1500కు చూపుడు ఆయకం పెట్టారు. 1500లలో ముప్పారపు చిన్నయుడప్ప ద్వారా 1400 ముట్టగా రిజిస్టర్ రోజు 100 రూపాయలు చెల్లించి 0.75 పైసల ప్రకారం వడ్డీ చెల్లిస్తే ఆయకం రిలీజ్ చేస్తామని ఈ పత్రం రాసుకొచ్చారు. భూమి కొక్క మారెప్ప ఆధీనంలోనే ఉంచుకున్నట్టు సదర్‌రిజిస్టర్ డాక్యుమెంట్ స్పష్టంగా రాబడి ఉంది. వివాదం ఇలా మొదలైంది. ప్రస్తుతం కొక్క మారెప్ప వారసులు తమ భూమిని ఆయకం పెట్టుకుని వదలకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నారని రామాంజినేయులు, వెంకటేషులు అనువారులుపై కోర్టుకు వెళ్లారు. రాజకీయ బలంతో దళితులైన మమ్మల్ని అన్యాయం చేసి అసైన్డ్ పట్టా ఇచ్చినట్లు రికార్డులలో నమోదు చేయించుకున్నారని మా భూమిని వారి పేరిట ఎలా ఎక్కిస్తారని అలాగే అవన్నీ నకిలీ పాస్ పుస్తకాలని ఆరోపిస్తున్నారు. పరంబోకు భూమి అయితే పట్టా మంజూరు చేయవచ్చు కానీ మాతో రిజిస్టర్ ఆయకం పెట్టుకున్న భూమిని ఎలా అసైన్డ్ చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో భూమి మాదంటే మాదంటూ గత కొన్ని నెలలుగా వివాదం నడుస్తోంది. ప్రస్తుతం వివాదం ముదిరి పాకాన పడింది.

ప్రత్యేక ఆధార్‌క్యాంపు ఏర్పాటు

మాట్లాడుతున్న ఎంపిడిఓ బివి.రమణ

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

మండలంలో ప్రత్యేక ఆధార్‌క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 23, 24, 25 తేదీల్లో శింగనమల గ్రామ సచివాలయం తరిమెల గ్రామ సచివాలయంలో 26, 27 తేదీల్లో వెస్ట్ నర్సాపురం గ్రామ సచివాలయంలో, జిల్లా పరిషత్ హైస్కూల్ పెరవలిలో ప్రత్యేక ఆధార్‌క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ సేవలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

వ్యక్తిగత కక్షలతోనే వినుకొండ హత్య

- టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

బ్యాళ్ల నాగేంద్ర

వ్యక్తిగత కక్షతోనే గత వారంలో వినుకొండ ప్రాంతంలో హత్య జరిగిందని టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర తెలిపారు. ఆయన మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. గత ప్రభుత్వ హయాంలో ఎందరో రాజకీయ హత్యలకు బలి అయ్యారని, వ్యక్తిగత హత్యలను రాజకీయాలకు ఆపాదించడం మంచి పద్ధతి కాదన్నారు. ధర్నా పేరుతో ప్రజలను మభ్య పెట్టి లబ్ది పొందాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు ఎవరూ ఆయన మాటలు నమ్మే పరిస్థితి లేరని తెలిపారు.

గెస్ట్ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భర్తీ

- జిల్లా కోఆర్డినేటర్ ఎ.మురళీకృష్ణ

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ/అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్య సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భర్తీ చేయనున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎ.మురళీకృష్ణ ప్రకటనలో తెలిపారు. పాఠశాలల వారీగా ఖాళీ పోస్టుల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. మలుగూరు(బాలురు)-టీజీటీ హిందీ, పీజీటీ ఇంగ్లీష్, పిఈటి, తిమ్మాపురం (బాలికలు) టీజీటీ సైన్స్, టిజిటి గణితం పిజిటి గణితం, పిజిటి-జీవశాస్త్రం, పిడి, కణికల్(బాలురు) జేఎల్-గణితం, నల్లమాడ(బాలికలు) టిజిటి-ఫిజికల్ సైన్స్, టిజిటీ హిందీ, జేఎల్-ఇంగ్లీష్, జేఎల్-హిస్టరీ, పిఈటి, బి.పప్పూరు(బాలురు)-టిడిజి-ఫిజికల్ సైన్స్, టిజిటి-హిందీ, అమరాపురం(బాలికలు)-టిడిటి-హిందీ, టిజిటీ సోషల్, పిజిటి-ఇంగ్లీష్, పిజిటి-గణితం, హిందూపురం(బాలురు)-టిజిటి-ఫిజికల్ సైన్స్, టిజిటి-జీవశాస్త్రం, టిజిటి-హిందీ, పిజిటి-ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు డిగ్రీ, బిఎడ్, టెట్, పిజిటి పోస్టుకు పిజీ, బిఎడ్, టెట్, పిఈటీ, పిడి పోస్టులకు బిపిడి అర్హులు. ఇంగ్లీష్ మీడియంలో టీచింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ఆసక్తిగల వారు అన్నిసర్టిఫికెట్స్‌తోపాటు ఈ నెల 26వ తేదిన కురుగుంట గురుకుల పాఠశాలలో జరిగే/ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. బాలుర పాఠశాలలకు పురుష అభ్యర్థులు, బాలికల పాఠశాలలకు మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులు.

అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయించడం పట్ల ఎంఈఎఫ్ హర్షం

అనంతపురం న్యూటౌన్, జులై 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్ర బడ్జెట్ ద్వారా 15000 కోట్లు కేటాయించడం పట్ల మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యులు అమర్‌నాథ్, జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా కోశాధికారి పుల్లన్న, నగర అధ్యక్షులు నాగభూషణ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ రోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీఆరామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ద్వారా ఈ విషయం వెల్లడైందన్నారు. దేశంలోని ఉద్యోగుల ప్రయోజం కోసం ఆదాయపు పన్ను విధానంలో శ్లాబ్‌లను మార్పు చేసి, ఉద్యోగులకు ఊతం కల్పించారని అన్నారు. అదే విధంగా పూర్వోదయ స్కీంలో బీహార్, జాఖ్ఖండ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్, రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా చేర్చడంతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మ ఓదీకి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

రైతాంగాన్ని విస్మరించిన కూటమి నేతలు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ రైతు విభాగం నేతలు

అనంతపురం సిటీ, జులై 23 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగ సమస్యలను పూర్తిగా విస్మరించారని వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్.వి.నారాయణ విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పుడే రైతు భరోసా అందించి పెట్టుబడిసాయం అందించేవారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతులకు పెట్టుబడిసాయం అందించక పోవడం వల్ల రైతులు పంట సాగు చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు అనేక మంది నేటికీ పంటల సాగు చేయలేదని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు అవసరమైన విత్తనాలను తక్షణమే రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కనీసం రైతుల గురించి ఏ ఒక్క టిడిపి ప్రజా ప్రతినిధి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకుంటే వైసీపీ రైతు విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ రైతు విభాగం నేతలు చెన్నకేశవుల యాదవ్, చిదంబర రెడ్డి, రవినాయక్, వీరాంజి నేయులతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్, టైటిలింగ్ యాక్టు రద్దు తీర్మాణాలపై సంబరాలు

- పిఎం, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలాభిషేకం

చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కూటమి నేతలు

అనంతపురం అర్బన్, జులై 23 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ చొరవ వలనే కేంద్ర బడ్జెట్‌లో ఏపికి న్యాయం జరిగిందని టిడిపి నాయకులు అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌సూచన మేరకు అర్బన్ పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రధానిమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నారని, అలాగే కేంద్రం దృష్టికి ఇక్కడి సమస్యలు చాలా సార్లు తీసుకెళ్లారన్నారు. దాని ఫలితంగానే కేంద్ర బడ్జెట్‌లో ఏపికి 15వేల కోట్ల నిధులిచ్చారన్నానరు. అలాగే రాష్ట్రానికి జీవనాడిలా ఉన్న పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి, నీర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని చెప్పారన్నారు. ఇక పరిశ్రమలకు రాయితీలు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తామని చెప్పడం హర్షించ దగ్గ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా అధ్యక్షుని, టిడిపి పార్టీ పార్లమెంట్ ఉ పాధ్యక్షులు డిష్ నాగరాజు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కురువ సంఘ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి కాశీ విశ్వనాథ్, బిసి సంఘం నాయకులు జోగి రాజేంద్ర, తెలుగుదేశంపార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, గోళ్ల సుధాకర్‌నాయుడు, తమ్మినేని వేణు, రాయల్ కొండయ్య, వన్నూరప్ప, మాజీ కార్పోరేటర్ మల్లెల దుర్గేష్, సుంకన్న, కుళ్లాయప్ప, కుమార్, బాలకృష్ణ, చలం టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు అమర్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, మహిళ నాయకురాలు నేహా ఆయేషా, గడిపూటి సురేష్‌చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపికి నిధులు కేటాయింపులపై హర్షం

అనంతపురం అర్బన్, జులై 23 ప్రభాతవార్త

మోదీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పిఎం లక్ష్మిప్రసాద్

పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం పోలవరం ప్రాజెక్టుకి ఆర్థిక సాయం చేయడం పట్ల టిడిపి డాక్టర్ షెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీక్యాంపు కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తె లియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపికి అత్యధిక నిధులు కేటాయించడం పట్ల హర్షం

తాడిపత్రిఅర్బన్, జూలై 23 ప్రభాతవార్త

పోతుల గంగాధర్ యాదవ్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక నిధులు కేటాయింపు పట్ల బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో అమరావతికి 15 వేల కోట్ల ప్రత్యేక సాయంతో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి తమ ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులు, పోలవరానికి పెద్దపీట వేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామనడం పట్ల అభినందనలు తెలిపారు. వెనుకబడిన జిల్లాలైన రాయలసీమ ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి కింద నిధులు, విశాఖ - చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్ - బెంగళూరు క్యారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించడం పట్ల ఆయన ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

CHANGE OF NAME

I, **URCHINTLA KHAJA MODDEN** (old name), S/o URICHINTLA ABDUL RAHIMAN, (old name) D.No:18/21A-1, Thilak nagar, Near RTC BUS STAND CIRCLE, GUNTAKAL, ANANTAPUR (Dt) A.P-515801. have my name changed to **URCHINTLA KHAJA MODDEN SHAIK** (new name) S/o **URCHINTLA ABDUL RAHIMAN** (new name) for all future purpose,

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా వి.వెంకటేశ్వర్లు, S/o వి.రామాంజనేయులు, D.No: 9/32, ఓగేటి వీధి, తాడిపత్రి, అనంతపూర్-515411 నందు నివసిస్తున్న వి.వెంకటేశ్వరులు తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : V.VENKATESWARULU
SY NO: 620-A
This property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 1334/2009
East: వి.వెంకటరమణ గారి 82,83 ప్లాట్లు, South: 30 అడుగుల రోడ్డు, West : వి.ఎలకలయ్య గారి 58,59 ప్లాట్లు, North: 30 అడుగుల రోడ్డు

C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా ఎస్.నజిరన్, W/o ఎస్.ఖాదర్ బాషా, D.No: 3/508-3, కృష్ణాపురం రోడ్డు, తాడిపత్రి, అనంతపూర్-515411 నందు నివసిస్తున్న ఎస్.నజిరిన్ తన ఆస్తిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఈ షెడ్యూల్స్ స్థిరాస్తిపై ఎవలికైనా ఎటువంటి క్రైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : S.NAZIRIN
SY NO: 268-A
The property is situates in TADIPATRI mandal with the following particulars.
DOC NO: 3790/2008
East: ఇదే సర్వే నెంలో గల నీ భూమి, South: ఎస్.జహారా గారి భూమి, West : 40 అడుగుల రోడ్డు, North: మునిరా గారికి విక్రయించిన భూమి

C.RAMESHNATHA REDDY (Advocate), THADIPATRI

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT JUDGE, ANANTAPURAMU
I.A.No: 387/2022 in O.S.No:73/2014
Between:
1) Shaik Azeez & 7 others.. ..Petitioners/ Plaintiffs
and
1) Raziya Bee & 21 others.. ..Respondents/Defendants
NOTICE TO R4,R6,R10 to R16
To,
R4: Shasha Bee, W/o Khaleel, aged 48 years, Muslim, Furniture Shop, R/o Elluru Village, Penagaluru Mandal, YSR Kadapa District
R6: S.Roshan, S/o Late Rahim Saheb, aged about 35 years, Business
R10: Daruru Subbarayudu, S/o D.Chinna Subbaiah, aged about 49 years, Hindu, Business, R/o Pothapalli Village, Chakrampeta Post, Penagaluru Mandal, YSR Kadapa District
R11: Daduluri Peddakka, W/o D.Ramappa, Hindu, Major, House-wife, R/o A.R.Police lines, Ananthapuramu.
R12: D.Alivelamma, W/o B.Nagaraju, Hindu, Major, House-wife, R/o D.No. 1-182-7, Rangaswamy Nagar, Ananthapuramu
R13: M.Kalavathi, Major, Hindu, House-wife, W/o M.Partha sarathi, Inspector of Police, District Police Office, Ananthapuramu
R14: S.Venkatalakshmi, W/o S.Narayana Swamy, Hindu, Major, House-wife, R/o D.No. 17-284, Neeruganti Veedhi, Ananthapuramu
R15: P.Somasekhar, S/o P.Kondaiah, Hindu, Major, Business, R/o D.No: 10-343, Adimurthy Nagar, Ananthapuramu.
R16: R.Satyanarayana, S/o Late Ratnakaram Sesham Raju, Employee, R/o D.No: 4-464-A, 4th Road, Ananthapuramu.
పై దావాలోని 4,6,10,11,12,13,14, 15,16వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 05-08-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వార

04ATP13_04ATP13.qxd 23-07-2024 PM 10:11 Page 1

121 పాఠశాలల్లో మొదటి విడత న్యూట్రేషియన్ గార్డెన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ , హాజరైన సంబంధిత అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, జులై 23, ప్రభాతవార్త ప్రతినిధి:

ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక నివాసితులతో కూడా పాఠశాలల్లో పోషక ఆహార గార్డెన్‌ను అభివృద్ధి చేయడానికిచర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. ఇందుకు 121 పాఠశాలల్లో పోషక ఆహార గార్డెన్స్ కార్యక్రమం అమలుపై జిల్లా డిఇఒ మీనాక్షి, మధ్యాహ్నభోజనం అధికారి రామకృష్ణ, ఐసిడిఎస్ పిడి నాగమల్లీశ్వరీ, వ్యవసాయాధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్‌తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి పోషన శక్తి నిర్మాణ పథకం అమలులో భాగంగా ప్రతి పాఠశాలలో స్కూల్ న్యూట్రీషియన్ గార్డెన్‌ను ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. సాంకేతిక సహాయం, శిక్షణ , విత్తనాలు, నారు, ఎరువులు మొదలైన వాటిని కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, అటీవీశాక లైన్ విభాగాలు కలసి పొందవచ్చని, సరిహద్దు, గోడ నిర్మాణం, భూమి చదును చేయడం మొదలైన కార్యక్రమాలను నరేగా పథకం కింద చేపట్టవచ్చని పేర్కొన్నారు. తోటపని పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆయా పాఠశాల ఖాళీ స్థలాల్లో విద్యార్థుల చే పొద్దుతిరుగుడు, మొక్కజొన్న, గుమ్మడికాయలు, టమాటాలు, మరియు బంగాళదుపం వంటి ఆసక్తికర మొక్కలు పెంచే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గార్డెన్ కోసం ఎకో క్లబ్‌లు క్రింద సాధన కార్యక్రమాలు నిర్వహించాలని, కదిరి డివిజన్ పరిధిలో వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో పై కార్యక్రమాలు నిర్వహజంచాలని మడకశిర నియోజకవర్గంలో ఉద్యానవన శాఖ అధికారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని, డిఇఒ ఆధ్వర్యంలో పెనుకొండ, పుట్టపర్తిలలో పై కార్యక్రమాలు చేపట్టాలని హిందూపురం, ఐసిడిసిపిడి ఆధ్వర్యంలో కార్యక్రమాలు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ధర్మవరం, కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్పాన్సర్‌షిప్ ఫారెస్టర్ కేర్ అప్రూవల్ సమావేశం

జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధ్యక్షతన అప్రూవల్ కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశం మందిరం నందు స్పాన్సర్ షిప్ ఫారెస్టర్ కేర్ అప్రూవల్ సమావేశం నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా 378 మంది పిల్లలకు తాత్కాలిక ప్రతిపాదన ద్వారా స్పాన్సర్‌షిప్ పథకానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అనాథ పిల్లలు హెచ్ఐవి ప్రభావిత పిల్లలు పిఎం కేర్ పిల్లలు కోవిడ్, సెమి ఆర్ఫాన్ బాల బాలికలు ఇంటి వాతావరణంలో చక్కగా చదువుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి నాగమల్లీశ్వరీ, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు మురళీధర్, నాగలక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌జె.రత్నాకర్‌ను కలసిని ఎస్‌పి

ఆర్‌జె.రత్నాకర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న, ఎస్‌పికి పూలమొక్కను అందిస్తున్న పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్ , ప్రశాంతినిలయం, పుట్టపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌లలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్‌పి

పుట్టపర్తి, జులై 23, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌ను జిల్లా నూతన ఎస్‌పివి.రత్న మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు ప్రశాంతి నిలయంలో ఆమె రత్నాకర్‌ను కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. అలాగే ఎస్‌పివి.రత్నను పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ జిల్లాపోలీస్ కార్యాల యంనందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పికి పూలమొక్కను అందించి పరిచయం చేసుకున్నారు.

పోలీస్ స్టేషన్‌ల ఆకస్మిక తనిఖీలు

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న పుట్టపర్తిలోని ప్రశాంతినిలయం సెక్యూరిటీ వింగ్, పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. సిబ్బందియొక్క వివరాలు, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ల ను శుభ్రంగా ఉంచుకో వాలని, దేశవిదేశీ భక్తులు వస్తున్నందు ఎటువంటి భద్రతా లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకో వాలని సెక్యూరిటీ వింగ్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ నందు పోలీస్ స్టేషన్ ఆవరణం, గదులు, రిసెప్షన్, కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో గస్తీలు నిర్వహించాలని, నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వెంట ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సెక్యూరిటీ వింగ్ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్‌బిఎస్ఐ ప్రదీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఇసుక స్టాక్‌యార్డులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, జులై 23, ప్రభాతవార్త ప్రతినిధి:

ఇసుక స్టాక్ యార్డుల యందు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మైనింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఉచిత ఇసుక విధానం ద్వారా డిఎల్ఎస్‌సి సమావేశంను సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణు, సెబ్ అధికారులతో కలసి నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జులై 8వ తేదినుండి ఉచితంగాఇసుక సరఫరా చేస్తున్నా మని, ఇసుక పూడికతీత కార్యక్రమాలు త్వరిత గతిన చేపట్టాలన్నారు. జలవనరులు, మైనింగ్, రెవెన్యూ, కాలుష్యనియంత్రణ మండల శాఖల ఆధ్వర్యంలో జులై 30వ తేదిలోపు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సంబందిత తమశీల్దార్లు, మైనింగ్ అధికారులు ఇసుక రీచ్‌లను గుర్తించా లని, వారంలో మూడు సార్లు మైనింగ్ అధికారు లు డంపింగ్ యార్డు లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గతంలో స్వయం సహాయక సంఘాలకు ఇసుక రీచ్‌లను అప్పగిం చడం జరిగిందని, అటువంటి నివేదికలు త్వరితిగతిన తనకు అందజేయాలని డిఆర్‌డిఎ పిడిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రాంతాల నుండి ఇసుకను తీసుకువచ్చేందుకు అయ్యే నిర్వహణ వ్యయాన్ని మాత్రమే వసూలు చేస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. 1800 425 6041 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని, ఎవరైనా ఈ నెంబర్‌కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. అక్రమ, అనధికారిక త్రవ్వకాలపై ఉక్కుపాదం మోపుతూ బ్లాక్ మార్కెట్‌కు తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి అక్రమాలకు పాల్పడేవారి వాహనాలను సీజ్ చేసి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు కదిరి వంశీకృష్ణ, డిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జున, అధికారులుప్రతాప్, కృష్ణారెడ్డి, క్రాంతి శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిశు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

శిశుఆధార్‌ను నమోదు చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జులై 23, ప్రభాతవార్త

ప్రభుత్వం కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) ద్వారా అందిస్తున్న శిశుఆధార్ సేవలను మంగళవారం నుండి సమీప అంగన్‌వాడీ కేంద్రాలో ప్రారంభించడం జరిగిందని, ఈ సేవలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్ప కోరారు. ఆమె మాట్లాడుతూ, ఈ నెల 23వ తేది నుండి 27వ తేది వరకు కొత్తచెరువు మండల పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలలో ఉచిత ఆధార్ నమోదు సేవలు అందిస్తారన్నారు. ఈ మేరకు మంగళవారం కొత్తచెరువు-2, కొత్తచెరువు-3, మేదర వీధులలో శుశుఆధార్‌లను నమోదు చేశారు. అలాగే బుధవారం ధర్మవరం రహదారిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఇందుకు సంబంధించి సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమరావతికి నిధులు కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

పల్లె సింధూరరెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే (ఫైల్ పోటో)

పుట్టపర్తి రూరల్ జులై 23 ప్రభాతవార్త

ఏపి రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్లను కేటాయించడం పై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏపి ప్రజల కలల రాజధాని నిర్మాణం కోసన ప్రత్యేక సాయం నిధి క్రింద కేంద్ర ప్రభుత్వం కేటాయించడంతో పాటు అవసరాన్ని బట్టి అదనంగా ఆ నిధులను ఇస్తామని ప్రకటించినం దుకు హర్షం వ్యక్తం చేస్తు మంగళవారం ఎమ్మెల్యే ఏపి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడికి రాష్ట్రభివృద్ధి కొరకు కేంద్ర పెద్దలతో మాట్లాడి అత్యధిక నిధులు తీసుకోరావడం కోసం విశేఖ కృషి చేసిన నవ్యాంధ్ర నిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రమిక కారిడార్ లోని నోడ్‌లను ప్రత్యేక సాయం చేయడం జరిగిందన్నారు. హైదరా బాద్- బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామి క కేంద్రాలను నీళ్లు విద్యుత్ రోడ్లు, హైవేల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ప్యాకేజీ కింద నిధులు ఏపి విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆంధ్ర సరిహద్దుకు చేరిన తుంగభద్ర జలాలు...

సరిహద్దులో ప్రవహిస్తున్న తుంగభద్ర జలాలు....

రాయదుర్గం, జూలై 23 ప్రభాతవార్త:

తుంగభద్ర జలాలు ఆంధ్ర సరిహద్దులోని 105కిలోమీటర్ వద్దకు మంగళవారం సాయంకాలం చేరుకున్నాయి. సోమవారం

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

హెచ్చెల్సీ అధికారులు తుంగభద్ర డ్యాంలో నీటిని విడుదల చేయడంతో నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ సరిహద్దులోకి జలాలు చేరడంతో రైతులు జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. సరిహద్దులో 500క్యూసెక్కులకు పైగా నీటి ప్రవాహం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయానికి 92636క్యూసెక్కుల వరద నీరు వస్తోందని తుంగభద్ర జలాశయం అధికారులు తెలిపారు. డ్యాంలో 92.01టిఎంసి నీటి నిలువ ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రజా శ్రేయస్సు,ప్రజా సంక్షేమ బడ్జెట్

- జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న జిఎం శేఖర్

గోరంట్ల జులై 23 ప్రభాతవార్త

కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిక వార్షక బడ్జెట్ ప్రజా శ్రేయస్సు ప్రజా సంక్షేమ బడ్జెట్‌గా బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రభివృద్ధికి సంక్షేమానికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇల్లు లేనివారికి కేంద్రం కొత్తగా 3 కోట్లతో ఇళ్లు, ఇళులేనివారికి కేంద్రం ప్రధాన మంత్రి ఆవాస్ మోజన పథకం కింద మరో 3కోట్ల ఇళ్లు నిరార్మించనున్నట్లు ప్రకటించటం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. పట్టణాల్లో కోటి ఇళ్లు నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేసిందన్నారు. ఇందుకు గాను బడ్జెట్‌లో అర్బన్ హౌసింగ్ కోసం 22 లక్షల కోట్లను ఏటాయించినట్లు తెలిపిందన్నారు. రాజదాని అమరావతి అభివృద్ధికి 15వేల కొట్ల ప్రత్యే సాయం అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు కేటాయింపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైతులకు జీవనాగి పోలవరం అన్నారు. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రమిక కారిడార్‌లోని నోడ్‌లను ప్రత్యేక సాయం చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్- బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలను నీళ్లు విద్యుత్ రోడ్లు, హైవేల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ప్యాకేజీ కింద నిధులు ఏపి విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సత్యసాయి జిల్లా తరపున కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడికి రాష్ట్రభివృద్ధి కొరకు కేంద్ర పెద్దలతో మాట్లాడి అత్యధిక నిధులు తీసుకోరావడం కోసం విశేఖ కృషి చేసిన నవ్యాంధ్ర నిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసిన ధర్మవరం తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్, ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్, జులై 23 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్నలను ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మరార్యద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని సమస్యలు, పరిస్థితుల గురించి ఇరువురితో చర్చించారు. వీటిపై కలెక్టర్, ఎస్పీ సానుకూలంగా స్పందించారు.

నియోజకవర్గంలో తప్పు ఎవరు చేసినా రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని దానికి మేము పూర్తిగా సహకారం అందిస్తామని శ్రీరామ్ అన్నారు.

బాల్య వివాహాలు ఒక్కటే జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త

జిల్లాలో బాల్య వివాహాలు ఒక్కటే కూడా జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో బాల్య వివాహాల నివారణ, కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో దృష్టి పెట్టాలని ఇందుకోసం అంకితభావం కలిగిన అధికారులతో టీంను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎందుకు జరుగుతున్నాయో స్వచ్ఛంధ సంస్థలు దృష్టి సారించాలని, వాటి మూలాలపై ఆరా తీయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులను బాల్య వివాహాల నివారణ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించాలని, వారి ద్వారా బాల్య వివాహాలు జరగకుండా ఆపిన అనంతరం పిల్లలకు చెందిన వారి కుటుంబాల్లో వారికి నైపుణ్యం కలిగించే శిక్షణ అందించి జాబ్‌మేళాలో ఉద్యోగం ఇపించేలా చూడాలన్నారు. జిల్లాలోని పాఠశాలలకు టీచర్లు అంతా వెళ్లేలా చూడాలని, పాఠశాలల్లోని తల్లిదండ్రుల కమిటీ సమావేశాల్లో పిల్లల అట్రాక్షన్, ఇతర విషయాలపై చర్చించాలన్నారు. రిజిస్టర్ కార్యాలయంలో మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం వచ్చే వారి వయసు వివరాలు పరిశీలించాలన్నారు. బాల్య వివాహాల నివారణకు మండల సమైక్య కార్యాలయాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయో అలాంటి మండల, గ్రామాల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. ఆధార్‌కార్డులో వయస్సు మార్పుల నమోదును ఎవరైనా చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇబ్బందుల గురించి జెజిబివి, రెసిడెన్షియల్, ఇతర పాఠశాలల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిపిఇ ప్రభాకర్‌రావు, ఎస్‌డిపిఓ ప్రతాప్‌కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, మెప్మా పిడి విజయలక్ష్మి, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, డిడబ్ల్యుఓ రామాంజినేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డివిఇఓ వెంకటరమణనాయక్, రెడ్ సంస్థ భానుజా, ఏపిఎస్‌డిఇ జగన్, జిసిడిఓ వాణిదేవి, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ ఆదిశేషనాయుడు, డిఇఓ కార్యాలయం ఏడి నాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న అధికారులు

నిండు కుండలా తుంగభద్ర జలాశయం..!

-జలాశయంలో 93.463 టీఎంసీల నీరు

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

కర్నాటకలోని తుంగభద్ర జలాశయం నిండు కుండలా మారింది. జలాశయంలో మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి 93.463 (1629.84 అడుగులు) టీఎంసీల నీరు నిలువ ఉంది. జలాశయానికి ఎగువ నుండి సగటున 85,148 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 15,159 క్యూసెక్కుల అవుట్ కొనసాగుతోంది. గత ఏడాది ఈ సమయానికి జలాశయంలో 21.356 టీఎంసీల నీరు నిలువ ఉండేదని అధికారుల ద్వారా తెలిసింది. తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో ఇదేవిధంగా కొనసాగితే మరో రెండు మూడు రోజుల్లో జలాశయం పూర్తిగా నిండిపోయి నీటిమట్టం 105.788 టీఎంసీలకు చేరుకుంటుందని తెలుస్తోంది. జలాశయం పూర్తిగా నిండితే ఈ ఏడాది జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు కేటాయింపుల మేరకు నీరు వస్తుందని సమాచారం. ఇదిలా ఉండగా సోమవారం హెచ్ఎల్‌సీకు తుంగభద్ర జలాలను విడుదల చేసిన విషయం తెలిసిందే.

నిండుకుండలా కనిపిస్తున్న తుంగభద్ర జలాశయం